# MOVIE TIME

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

29.09.2024
ఆదివారం | మెదక్
www.prajaswaramdaily.com






## చిరంజీవికి 'అవుట్ స్టాండింగ్ అఛీవ్మెంట్' అవార్డు

ప్రతిష్టాత్మక ఐఫా 2024 అవార్డుల కార్యక్రమం అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సినిమా వేడుకకు భారత దేశంలోని అన్ని సినిమా ఇండస్ట్రీలకు సంబంధించిన హీరోహీరోయిన్లు హాజరయ్యారు. ముందుగా ప్రకటించిన అవార్డుల లిస్ట్ మేరకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ నుండి మెగాస్టార్ చిరంజీవికి 'అవుట్ స్టాండింగ్ అఛీవ్మెంట్ ఇన్ ఇండియా' అవార్డు దక్కింది. ఈ అవార్డను నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ కలిసి చిరంజీవికి అందజేశారు. దానికి సంబందించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సమంత 'వుమెన్ ఆఫ్ది ఇయర్'

సౌత్ బ్యూటీ సమంత మరో అరుదైన అవార్డును దక్కించుకున్నారు. తాజాగా జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో ఆమె "వుమెన్ ఆఫ్ది ఇయర్' అవార్డును సొంతం చేసుకున్నారు. దాంతో సమంత మరోసారి నేషనల్ వైడ్ ట్రెండ్ అవుతున్నారు. ఇక తమ అభిమాన నటి ఈ ప్రతిష్టాత్మక అవార్డ్ దక్కించుకోవడంతో సామ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక సమంత సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆమె బాలీవుడ్ స్టార్ వరుణ్ ధావన్ తో హనీ బన్నీ అనే వెబ్ సిరీస్ చేస్తున్నారు. హాలీవుడ్ "సిటాడెల్" కు రీమేక్ గా వస్తున్న ఈ సిరీస్ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుంది.



## రీఎంట్రీ ఇస్తున్న అఖిల్ హీరోయిన్



అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన అఖిల్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ బ్యూటీ సయేశా సైగల్. ఆ సినిమా పరాజయం కావడంతో తెలుగు ఆమెకు పెద్దగా అవకాశాలు దక్కలేదు. దాంతో తమిళ, హిందీలో అవకాశాలు దక్కించుకొని పలు సినిమాల్లో నటించింది. కానీ, అనుకున్నంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత సినిమాలకు స్వస్తీ చెప్పేసి తమిళ స్టార్ ఆర్యను ప్రేమించి పెళ్లిచేసుకొని వివాహబంధంలోకి అడుగుపెట్టింది. ఈమధ్యే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది కూడా. ఇక ఇప్పుడు మరోసారి తెరపైకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అది కూడా తన భర్త ఆర్యతోనే. అవును ఆర్య హీరోగా త్వరలోనే కొత్త సినిమా మొదలుకానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా సయేశాను తీసుకున్నారట మేకర్స్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పై అధికారిక ప్రకటన రానుంది. మరి చాలా కాలం తరువాత రీ ఎంట్రీ ఇస్తున్న సయేశా ఆడియన్స్ ను ఏమేరకు మెప్పిస్తుందో చూడాలి.

## జాన్వీ యాక్టింగ్‌కు బాయ్ ఫ్రెండ్ ఫిదా

శ్రీదేవి కూతురు జాన్వీ తొలిసారిగా తెలుగులో నటించిన దేవర మూవీ మంచి టాక్ తో దుసుకువెళ్తోంది. క్రిటిక్స్ రివ్యూలు ఎలా ఉన్నా.. మూవీ మాత్రం భారీ కలెక్షన్లు రాబడుతోంది. ఇక ఈ సినిమాలో జాన్వీ పాత్రకు సైతం మంచి మార్కులే పడ్డాయి. జాన్వీ చాలా తక్కువ సేపే మూవీలో కనిపించినప్పటికీ.. తన పరిధి మేరకు బాగానే నటించిందన్న టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే దేవరలో జాన్వీ నటనకు ఆమె బాయ్ ఫ్రెండ్ ఫిదా అయ్యాడు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. ''నేనేమైనా కలలో ఉన్నానా?'' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.





## దేవర కలెక్షన్ల సునామి.. మొదటి రోజు 172 కోట్లు!

దేవర దుమ్ము దులిపేసింది. క్రిటిక్స్ నుంచి కాస్త మిక్స్ డ్ టాక్ వచ్చినప్పటికి కలెక్షన్లు మాత్రం ఇరగదీశాయి. మొదటి రోజు 172 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించినట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ కలెక్షన్లు తారక్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేసేలా ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు అక్కడ ట్రేడ్ వర్గాలను సైతం ఎన్టీఆర్ 'దేవర' సినిమా ఓపెనింగ్ డే కలెక్షన్స్ ఆశ్చర్యపరిచాయి. బాలీవుడ్ బిగ్గెస్ట్ హిట్ ఆఫ్ 2024 శ్రద్ధ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన 'స్త్రీ 2' కంటే 'దేవర' సినిమా ఓపెనింగ్ కలెక్షన్స్ ఎక్కువ. హారర్ కామెడీగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'స్త్రీ 2' ఇండియాలో తొలి రోజు 54 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్ట్ చేసింది. ఎన్టీఆర్ సినిమా సుమారు 90 కోట్ల రూపాయల గ్రాస్ వసూలు చేసింది. ఇండియా వైడ్ కంపేర్ చేస్తే... 'కల్కి 2898 ఏడీ' కంటే కాస్త వెనుకబడింది 'దేవర'. రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఏడీ' ఓపెనింగ్ డే ఇండియాలో 95 కోట్ల రూపాయల గ్రాస్ వసూలు చేసింది. దాని కంటే ఐదు కోట్లు తక్కువగా... 90 కోట్ల గ్రాస్ రాబట్టింది దేవర. అయితే... తెలుగు రాష్ట్రాలలో 'దేవర'కు ఎక్కువ కలెక్షన్స్ వచ్చాయి. ఇక్కడ 'కల్కి 2898 ఏడీ'ని బీట్ చేసింది. తెలుగులో 'కల్కి 2898 ఏడీ' సుమారు 45 కోట్ల రూపాయల షేర్ రాబడితే... దానికి ముందు 'సలార్' 50.50 కోట్ల రూపాయల షేర్ రాబట్టి... తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో హైయెస్ట్ షేర్ రాబట్టిన సినిమాల జాబితాలో నిన్నటి వరకు రెండు, మూడవ స్థానాలలో ఉన్నాయి. ఆ రెండిటిని ఎన్టీఆర్ 'దేవర' సినిమా వెనక్కి నెట్టింది.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, **EDITOR: PURAM MAHESHWAR.** RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999